కథానిక:

# బర్ఖాసా

రాముడు జైల్లోనించి బయటికి వచ్చేటప్పుడు, "నువ్వు యెక్కడికి వెళ్లాలనుకుంటున్నావ్?" అని జైలరు అడిగాడు.

రాముడు యింతవరకు యీ విషయాన్ని గురించి ఆలోచించనేలేదు. వాడిది అలహాబాదు జిల్లా. వాళ్ల వూళ్లో దాదాపు అందరూ అగ్రవర్ణస్తులే! వాడు బ్రాహ్మణవిధవయింట్లో చోరీ చేశాడు. చోరీసొత్తు తిప్పి తిప్పిచూసినా, నాలుగు తంగాల కనామించదు. యీ కాస్తకే పన్నెండు మాసాలు శిక్ష వేశారు. పైగా కఠినశిక్ష. ఇంటికి చేరితే అగ్రవర్ణాలవారు వొకందాన వూరుకుంటారా? వూళ్లో అడుగుపెట్టగానే మళ్లీ పంచాయతీ కూడుతుంది. న్యాయం పేరిట పెద్ద తతంగం జరిపితీర్పు చెపుతారు. 'యాభై చెప్పు దెబ్బలు, పైన పంచాయతీదార్ల ఖానాలు!' ఇవన్నీ జరిగినాక కూడా, తన మానాన తనని బతకనిస్తారా? అయినదానికీ, కానిదానికీ వేలెత్తిచూపుతారు. వూళ్లో తనలాంటివాళ్లకి తరుగు లేదు. కాని తనుచేసిన నేరం రుజువయింది, శిక్ష అనుభవించి వచ్చాడు. అదీగాక తను కటికిబీదవాడు. వూళ్లో తనకంటె పెద్ద పెద్ద నేరాలు చేసినవాళ్లు, చేసేవాళ్లు చాలామంది వున్నారు. వాళ్ల గుట్టు మట్టంతా తనకి తెలుసు. జమీందారుగారి పురోహితుడు వొక

మూలం: శ్రీ త్రివేణీప్రసాద్ - అనువాదం: శ్రీ నన్నపనేని సుబ్బారావు

మాదిగదాన్ని మరిగాడు; నిత్యం జపతపాలు చేసే శాస్త్రిగారు కలకత్తాలో ముండని పెట్టాడు. సింగు బందిపోటుజట్టుకి నాయకుడు, యిక జమీందారుగారు సరేసరి. వారు చేసే ఘోరాలకి అంతు లేదు. కాని వాళ్లని వేలెత్తి చూపటానికి యెవరికి దమ్ములున్నవి! అందరూ చూసీ చూడనట్లు వూరుకోటానికి కారణం వారి నేరాలు రుజువు కావని కాదు! వాళ్ల యిళ్లల్లో డబ్బు మూలుగుతూవుంది. వారంతా గ్రామంలో జరిగే నేరాలువిచారించి శిక్షించే పంచాయతీ సభ్యులు! ఇక అలాంటి తావులో తను యెలా బతుకుతాడు?

రాముడు మౌనంగా వుండటం చూసి, జైలరు మళ్లీ అడిగాడు.

"అలహాబాదు వెళ్తాను బాబూ!" అన్నాడు రాముడు.

"అలహాబాదా? నీ యిల్లు ఆరాలో వుందికదూ?"

"అవును బాబూ. అలహాబాదే వెళ్లాలిబాబూ."

"దేనికి?"

"యింటిదగ్గర యేముంది. బాబూ అక్కడే యేదైనా నౌకరీ చేసుకుని పొట్ట పోసుకుంటాను."

జైలరు యిక యేమీ ప్రశ్నించలేదు. వాడి వేళ్లముద్రలు తీసుకుని, కొంత డబ్బు లెక్క పెట్టి యిచ్చాడు. తర్వాత సిపాయిని పిలిచి, వాణ్ణి బయటికి పంపించమన్నాడు.



రాముడు జైలు గోడలు దాటివచ్చి స్వేచ్ఛావాయువులు పీల్చాడు.

వాడు ఆ సాయంత్రమే అలహాబాదు రైలు యెక్కాడు.

## 2

రాముడు అలహాబాదు వచ్చిన వుద్దేశ్యం వేరు! ఇక్కడ కుంభమేలా జరుగుతూంది. దూరదూరాన్నుంచి యాత్రికులు వస్తారు. వారిలో కూర్చుని లేవలేని వట్టి చవటరకం లక్షాధికార్లుకూడా వుంటారు. వీలుగా వుంటే, వొక ఛాన్సు చూడవచ్చు! చేతి దెబ్బ కొట్టటంలో దిట్ట!

రోడ్డుమీద పూరీలు కొనుక్కు తిని, సంగమం వేపు బయలుదేరాడు. వాడి మనస్సు చాలా సంతోషంగా వుంది. మంచి శకునంకూడా అయింది. ఇవాళ మంచి మొత్తం దొరుకుతుం దనుకున్నాడు. వాడు చాకుకి వెళ్ళే రోడ్డున పోతున్నాడు. ధనవంతులు యీదారినె వస్తూ పోతుంటారు.

కాని ఇవాళ రోడ్డుమీద జనసమ్మర్దం లేదు. అసలు కుంభస్నానం చేసేవాళ్లు చాకుకి దేనికి వెళ్తారు? పనిపాట లున్నవాళ్లు సైకిళ్లమీదా, టాంగాలమీదా, కార్లమీదా పోతున్నారు. యీదారిని బయలుదేరినందుకు కొంచెం పశ్చాత్తాపపడ్డాడు; కాని చాలా దూరం సాగివచ్చాడు. శుభశకునసంగతి గుర్తు కొచ్చి, కొంచెం మనస్సు తేలికపడింది. గాలిమేడలు కట్టుకుంటూ, కాలు సాగించి పోతున్నాడు. ఇంతలో పక్కన పెద్దచప్పుడు అయింది; అటు తిరిగిచూశాడు. వొక సైకిలు మోటారుకి కొట్టుకుంది. మోటారువాడు వొకే పోకడ పోతున్నాడు! సైకిలుమీదనుంచి పడ్డ వ్యక్తి తెలివి తప్పి రోడ్డుమీద పడిపోయాడు. రాముడి హృదయంలో యేదో అచేతనప్రేరణ కలిగింది. పరుగెత్తుకుంటూ అతనివద్దకి వెళ్లాడు. నడికారుమనిషి; నలభై సంవత్సరాలు వుంటవి. తలకి బాగా దెబ్బ తగిలింది. నెత్తురు కారుతూవుంది. కోటు, పాంటు బదాబద లయినై; హాటు, మనీబాగ్ పక్కన పడివున్నవి. బాగ్ బటన్లు వూడి, లోపలినుంచి నోట్లు బయటికి తొంగిచూస్తున్నవి. రాముడు ముద్దుడై ఆ బాగ్ చేతిలోకి తీసుకున్నాడు. కాని కొన్ని క్షణాలు అలానే నిలబడిపోయి, చివరికి బాగ్ అతని పాంట్ జేబులో పెట్టివేశాడు. తర్వాత ఖాళీగా వచ్చే టాంగా ఆపి, సైకిలుని, అతన్ని టాంగాలో యెక్కించి, దగ్గర్లోవున్న ఆస్పత్రికి పోనివ్వమన్నాడు టాంగాని.

రాముడు బాబుని డాక్టర్లకి వప్పగింత పెట్టి, టాంగావాడికి తన జేబులోవున్న డబ్బునిచ్చి, అక్కడినించి వెళ్ళిపోయాడు.

కుంభమేలావద్దకి పోదామని బయలుదేరాడు. దారిలో హస్తలాఘవం చూపించటానికి చాలాసార్లు అవకాశం దొరికింది. కాని ఇవాళ యెందుకనో కాలూ, చెయ్యీ ఆడటంలేదు. వుండి వుండి తనమీద తనకే చిరాకు కలుగుతూవుంది. కారణం యేమిటో అర్థంకాకుండావుంది. ఇవాళ వాడి మనస్సు యేదో వొకవిధంగా వుంది. మనసులో ఇంత వుద్వేగం యెన్నడూ కలగలేదు. చేతిదెబ్బలో దిట్ట అనిపించుకున్న తను ఇవాళ....

పొద్దు గుంకేవేళకి రాముడు మళ్లీ ఆస్పత్రికి బయలుదేరాడు. ఆస్పత్రిలోకి వెళ్ళి విచారించి బాబుపక్కదగ్గరికి చేరుకున్నాడు. వారికి అనుకున్నంత దెబ్బ తగిలినట్టులేదు. తెలివిలోనే వున్నారు. వారి భార్యా పిల్లలు అక్కడికి వచ్చారు. యీ దుర్ఘటన నించి బయటపడినందుకు అందరూ మహాసంతోషంగా వున్నారు. ఆ బాబు రాముణ్ణి చూసి, రెండు చేతులూ యెత్తి నమస్కరించాడు—వాడేదో గొప్పవ్యక్తి అయినట్టు రాముడి మనస్సులో ఆత్మప్రశంసాభావం తలుకెత్తింది. కాని వెంటనే గతజీవితం గుర్తుకొచ్చి, ఆ భావం తేలిపోయింది. ఆ బాబుగారి అదృష్టం కాని వారిని నేను కాపాడింది యేముంది? ఎందుకో ఆ సమయాన నేను మంచి గుణంలో వున్నాను. లేకపోతే యీ శ్రమంతా ఎవడు చేసేవాడు? ఆ బాగ్ ఆయనజేబులోకి యెందుకు పోయేది? రాముడు ఇలా ఆలోచనలో వున్నాడు.

ఆ బాబు తన భార్యతో—"వీరే నా ప్రాణాలు కాపాడింది. సమయానికి వీరు లేకపోతే, నాగతి యేమయ్యేదో? బాగ్ లో పదివేల కరెన్సీనోట్లు వున్నవి. మన పాలిటి పెన్నిధిలాగా వీరు లేకపోతే మన కొంప దివాళాతీసేదే" అని చెప్పారు.

ఆమె సంతోషంతో, కుతూహలంతో రాముడివంక చూసింది. మోకాళ్లదాకా పంచకట్టి, చొక్కా తొడుక్కున్నాడు. కాళ్లకి చెప్పులులేవు. గడ్డంబాగా పెరిగివుంది. మీసాలు దట్టంగా చిక్కరు బొక్కరుగా వున్నవి. చాలారోజులనించి తైలసంస్కారం లేకపోవటంవల్ల, తల వెంట్రుకలు నిక్కపొడుచుకునివున్నవి. నల్లగా వున్నాడు. రాత్రిపూటచూస్తే దెయ్యం అనుకోవలసిందే. ఆ తీక్ష్ణమైన నేత్రాలు రెండూ విచిత్రంగా వున్నవి. పెద్ద మనుషుల నేత్రాలు యిలా వుండవు. ఆమె యిలానే రాముణ్ణిగురించి వూహించుకుంటూవుంది. రాముడు స్వార్థచింతతో—బక్షీషుకోసం వచ్చాడేమో ననుకుని పర్సుతీసి అయిదు రూపాయల నోటు యివ్వబోయింది.

కాని రాముడు స్వార్థచింతతో రాలేదు. వాడికి దెబ్బలు తగిలిన వ్యక్తిమీద జాలికలిగి సానుభూతితో చూసి పోదామనివచ్చాడు. ఇవాళ ఇలాంటినోట్లు యెన్ని వదిలివేయలేదు? నోటువంక చూడబుద్ధివేయలేదు. వాడు ఆమెకి చేతులెత్తి నమస్కరించాడు. ఆమె తన పొరపాటు గ్రహించి సిగ్గుపడింది. నోట్లు పది రూపాయలవి, వంద రూపాయలవి కూడా వున్నవి. కాని వాటిని ఆమె బయటికి తీయటానికి సాహసించలేకపోయింది. బాబుకుకూడా అయిదురూపాయల నోటు యివ్వబోవటం బాగుండలేదు. వారు యీ పొరపాటును సరిదిద్దుకునే వుద్దేశంతో—"భాయీ! మీ రెక్కడ వుంటున్నారు?" అని అడిగారు.

"రోడ్లమీద" అని సూటిగా చెప్పివేశాడు.

"యెక్కడైనా పని చేస్తున్నారా?"

"లేదండీ. పనికోసమే తిరుగుతున్నాను. యెక్కడా దొరకలేదు."

"మంచిది, ఎల్లుండి వుదయం యెనిమిదింటికి మా బంగళాకి రండి - 20, స్టాన్లీ రోడ్డు. మీ కేమైనా సహాయం చేయగలనేమో ప్రయత్నిస్తాను."

రాముడు నమస్కారంచేసి వెళ్ళాడు.

"చాలా పెద్దమనిషి. మనీబాగ్ లో పదివేల రూపాయలు వున్నా, అలా తాకలేదు" అన్నాడు బాబు.

## 3

నెంబరు 20, స్టాన్లీరోడ్డు. బంగళా కనుక్కోవటానికి రాముడికి పెద్దకష్ట మనిపించలేదు. ఎనిమిదింటికి ముందే అక్కడికి చేరాడు. అది వారు టీతాగేవేళ. వాడికి బిస్కట్లు, టీ యిచ్చారు. తర్వాత బాబుగారి రూములోకి తీసుకెళ్ళారు. గది అలంకరణం చూసి, రాముడు విస్తుపోయాడు. 'వీరు యెంత గొప్పవాళ్లు, నే నెంత క్షుద్రుణ్ణి. అయినా యింతవరకి నన్ను మీరనితప్ప, 'నువ్వు' అని పిలవలేదు. గొప్పతనమంటే యిలా వుండాలి. నేను కాస్త వుపకారం చేశానో లేదో, నాకు యెంత కృతజ్ఞత చూపిస్తున్నారు. కాని నిజస్వరూపం బయటపడితే?' రాముడు యిక ఆపైన ఆలోచించలేకపోయాడు. తనమీదనే యెక్కడలేని అసహ్యం పుట్టుకొచ్చింది. 'నేనూ మానవుల్లో లెక్కేనా? నిజంగా మానవుణ్ణి అయితే యిలా దిక్కూదరీ లేక దేనికి తిరుగుతాను?'

బాబు తలయెత్తి - "మీ రేంపని చేయ గలరు?" అని అడిగాడు.

రాముడు యథార్థం చెప్పటమే వుత్తమ మనుకున్నాడు. "బాబుగారూ, నేను పెద్ద చదువు లేమీ చదువుకోలేదు. ఇంగ్లీషు అసలు రాదు. కొద్దిగా హిందీ చదువు కున్నా. ఇంతవరకి నేను యెక్కడా పని చేయలేదు. ఇంటిదగ్గరే వున్నా, యేదైనా నౌకరీ చేసుకు బతుకుదామని అలహాబాదు వచ్చాను."

బాబు కొంచెం ఆలోచించి, చెప్పాడు- "మా ఆఫీసులో వొక బంట్రోతు కావాలి. మీకు యిష్టమయితే..."

బాబుసంకోచం గమనించి - "యేం పర్వాలేదు. సంతోషంగా యీ నౌకరి చేస్తాను" అన్నాడు రాముడు.

బాబుకి వొక బరువు తీరినట్టుగా వుంది. యీ నౌకరీవ్యవహారం ఆఫీసుకు సంబంధించినది. తన తరఫున కృతజ్ఞత కన్పరచటానికి మరో వుపాయం ఆలోచించాడు. "మీరు ఇవాళే వున్న సామాను తీసుకొని యిక్కడికి వచ్చి వేయండి. ఇక్కడే భోంచేస్తూవుండవచ్చు. చిన్న పిల్లలున్నారు, వాళ్ళతో మీకూ పొద్దుపోతుంది."

రాముడికి వొక పెద్ద బరువు మీద పడినట్టుంది. ఇక తన వ్యాపారమంతా కట్టిపెట్టి యీ బంగాళాలో వచ్చివుండాలి. యింట్లో యెక్కడచూసినా విలువైన వస్తువులు పడివున్నవి. యీ గదిలోనే వెయ్యి రూపాయలు చేసేవస్తువులకి తక్కువ లేవు. ఎప్పుడు గుబులు పుట్టిస్తుందో యీ నౌకరీలోమనస్సు కుదిరికగా వుంటుందా? కాలంగడపటానికి యేదో వొక వ్యాపకంవుండాలి. ఇక్కడ యెలా సంభవం?

రాముడు వెనకాముందాడటం చూసి- "మీరేమీ ఆలోచించవద్దు. వెంటనే వచ్చేయండి. ఇది మీస్వగృహంగానే భావించండి" అని చెప్పాడు బాబు.

ఇంకేం చేస్తాడు? రాముడు సాయంత్రమే గుడ్డలు రెండూ చేతబట్టుకుని బంగళాకి వచ్చాడు.

## 4

రాముడు మూడేళ్లనించీ బ్యాంకులో వుంటున్నాడు. ఆబాబు బ్యాంకులో డైరెక్టరు మేనేజరు. బాబుకి అందరికంటె రాముడి మీదే ఏక్కువ నమ్మకం. హెడ్ క్లార్కుకి తెలియని రహస్యాలుకూడా కొన్ని రాముడికి తెలుసు. ఒకసంస్థానాధీశుడు బ్యాంకులో మణుగు బంగారం వుంచాడు. యిది చాలా రహస్యం. ఆఫీసులో యిద్దరికో ముగ్గురికో తెలుసు. వారిలో రాముడు ఒకడు. వేలకొద్ది రూపాయల బాధ్యతకూడా వాడికి అప్పచెప్పుతుంటారు. వాడికి యిది బొత్తిగా యిష్టంలేదు. బుద్ధి యెప్పుడు గడ్డితింటుందో అని వాడిభయం. డబ్బుకి దూరంగా వుండటమేమంచిది. బాబుకు వాడి జీవితాన్ని గురించి యేమీ తెలియదు. యీ విషయమే వాణ్ణి సర్వథా బాధిస్తూవుంటుంది. తెలిసివుంటే డబ్బువిషయంలో యింత భరవాసాగా వుంటాడా? ఈ భర్వాసాయే వాడికి ప్రాణాంతకంగా వుంది. ఇదే వాణ్ణి నిలువునా కుంగతీసింది. మనస్సుని నిగ్రహించుకోటానికి యెంత మథనపడుతున్నాడో, యెంత పోరాడుతున్నాడో ఆ అంతర్యామికే తెలుసు. ఆ బాబుగారి భర్వాసా ప్రతినిమిషమూ వాణ్ణి వెన్నంటి, ప్రతిపనినీ పరిశీలిస్తున్నట్టుగావుంది. ఈ భర్వాసామువంచు వాడు తలవొగ్గాడు. దడదడ కొట్టుకునే గుండెతో సంయమమునే కఠినపరీక్షకిసిద్ధమైవున్నాడు.

ఇలాళ అకస్మాత్తుగా వొకబాధ్యత వచ్చి పడింది. లక్ష రూపాయల కరెన్సీనోట్లను రిజర్వుబాంకుకి తీసుకెళ్లాలి. ఇలాంటి పని హెడ్ క్లార్కుకి తప్ప ఎవరికీ అప్పగించరు. కాని ఆయనికి జబ్బుగావుండి ఇవాళ ఆఫీసుకి రాలేదు. బాబుగారు స్వయంగా వెళ్లేపనే! కాని రేపు డైరెక్టర్లమీటింగువుంది. రిపోర్టు తయారుచేయాలి. వారు చాలా పనివత్తిడిలో వున్నారు. ఇలాంటి పరిస్థితులో వారికి రాముడు గుర్తుకొచ్చాడు.

గంట మోగింది. రాముడు బాబుగదికి వెళ్లాడు. బాబు స్పష్టంగా - "కొంచెం రిజర్వుబాంకుకి వెళ్లిరావాలి. ఒక లక్ష కరెన్సీ అక్కడ జమకట్టాలి!" అని చెప్పాడు.

రాముడి మొఖాన నెత్తురుచుక్క లేదు. లక్ష రూపాయల కరెన్సీ! బాబుగారు తనని యెంత చిక్కులో పెడుతున్నారు. రాముడు నమస్కరించి - "బాబుగారూ, నౌకరు దొరలు చెప్పినట్టు నడుచుకోవలసిందే! వెళ్లిరాగలను కాని చాలా గొప్ప బాధ్యత బాబుగారూ!" అన్నాడు.

"అందుచేతనే నీకు . అప్పగించింది; నౌకర్లు యెవరూ లేకనా? నువు యింటి మనిషివి వాళ్లు పరాయివాళ్లు!"

ఈమాట రాముడి హృదయంలో నాటుకుంది. లోలోపల చాలాసార్లు వల్లించాడు. తర్వాత వెళ్లటానికి సిద్ధపడ్డాడు.

## 5


రాముడు పరధ్యానంగా సాగిపోతున్నాడు. ఒక చిల్లరకొట్టుదగ్గరికి వచ్చి ఆగిపోయాడు. కొట్టు, కొట్టుయజమానిని చూడగానే తప్పు తెలుసుకుని మళ్లీ కాలు సాగించాడు. వాడు చాలా తొట్రుపాటు పడుతున్నాడు. రిజర్వుబ్యాంకువద్దకి వెళ్లి, కాసేపు మెదలకుండా నిలబడ్డాడు. రెండడుగులు ముందుకు వేసి, మళ్లీ రెండడుగులు వెనక్కి వేశాడు. ఇలానే కొన్ని క్షణాలు గడిచినవి. వున్నట్టుండి తిన్నగా బ్యాంకు లోపలికి వెళ్ళిపోయాడు. పరిచయంవున్న, బంట్రోతులు పలకరించి బీడీ యివ్వబోయారు. కాని వాడికి అటు ధ్యాసే లేదు. వాడికి యేమీ వినిపించటంలేదు; అంతా అయోమయంగా వుంది. మెదలకుండా కౌంటరువద్దకి వెళ్లి క్షణకాలం నిలబడి, మళ్ళి గిరుక్కున వెనక్కి తిరిగాడు. బయటికి వచ్చి, దారినిపడి పట్టణం వెలుపలికి బయలుదేరాడు.

వాడు నిరుద్దేశ్యంగా, దిక్కూ దరీ లేకుండా పోతున్నాడు. త్రివేణివద్దకి చేరుకున్నాక మళ్ళి బాహ్యప్రపంచంలోకి వచ్చాడు. ఎందుకు యిలా చేసినట్టు? ఇప్పటికి బ్యాంకు మూసి వేసివుంటారు. వెనక్కి రెండడుగులు వేసి, మళ్ళి ఆనకట్టదగ్గరికి పోయి, మర్రిచెట్టుకింద చతికిలబడ్డాడు.

అలా అక్కడ యెంతసేపు కూర్చున్నాడో తెలియదు. వాడి పాతస్నేహితుడు, కూలిడబ్బులు చేతిలో వేసుకుని, సంతోషంగా యింటికి తిరిగివస్తున్నాడు. చెట్టుకింద రాముణ్ణి చూసి ఆశ్చర్యంతో - "ఎవరు? రాముడా! ఇక్కడున్నావేమిటి?" అన్నాడు.

కాని అతీపతీ చెప్పలేదు. ఆగంతకుడు మాత్రం యెంతసేపు నిలబడతాడు. తన దారిన తను పోయాడు - మూగవాడిమాదిరి కూచున్న రాముణ్ని వొంటరిగా వదిలి.

పొద్దు కూకింది. బాగా చీకటి పడింది. ఏడు, ఎనిమిది - పన్నెండు కొట్టాయి. అటు వచ్చేపోయే జనం పలచబడ్డారు. అంతటా నిస్తబ్ధత వ్యాపించింది. రాముడు అక్కడినించి లేచి, వచ్చినదారిని బయలుదేరాడు. కొంచెం దూరం పోయినాక అడుగు ముందుకు పడటంలేదు యంత్రచాలితునివలె ఒకతోటలో నిలబడిపోయాడు.



నలువైపులా పిండారబోసినట్టు వెన్నెల కాస్తూవుంది. మహాశివ రాత్రి దాను వర్ణించినట్టు గంగా యమునల శ్వేతశ్యామల ప్రవాహాలు కలయికవలె, జ్యోత్స్నా ఛాయల అద్భుతదృశ్యం కన్పిస్తూవుంది. రాముడి హృదయాన్ని అనుకరిస్తున్నట్టు, గాలి వీచినప్పుడు వృక్షలతల శ్యామలోజ్జ్వలచిత్రం చలిస్తూవుంది. వాడు రైలు కట్టకింద కూచుని సీలు వేసిన తోలుసంచి ముందు పెట్టుకున్నాడు. మాటిమాటికి చేతితో సీలును సవరిస్తున్నాడు. తర్వాత తల పైకెత్తి పైకో ఆలోచిస్తున్నాడు. మళ్లీ తల కిందికి వంచుకున్నాడు. బాహ్యప్రపంచంలో యేమీ సంబంధం లేనట్టు కూచున్నాడు. వున్నట్టుండి వాడి శరీరంలో వొకవిధమైన స్ఫూర్తి వచ్చింది. చప్పున లేచి సంచి నడుముకి కట్టుకుని రోడ్డుమీదికి వచ్చాడు. ముఖం మలినంగా వుంది. నడకలో తొట్రుపాటు కన్పిస్తూవుంది. అదేమయిన కొంచెంసేపు అచేతనంగా నడిచిపోయాడు. మళ్ళీ నెమ్మదిగా ఆగిపోయాడు. రెండడుగులు ముందుకు పడితే, రెండడుగులు వెనక్కి పడుతున్నవి. తత్ఫలితంగా వున్నచోటనే వుండిపోతున్నాడు. ఒకసారి మళ్లీ నడుంమీద చెయ్యి వేసిచూశాడు. అడుగు ముందుకు పడలేదు. చెయ్యి తీసివేశాడు. క్షణక్షణం మారుతున్న వాడి ముఖకవళికల్ని మనస్తత్వశాస్త్రజ్ఞులే వూహించగలరు. వ్యతిరేక భావాల సంఘర్షణ ముఖాన స్పష్టంగా గోచరిస్తూవుంది. మనిషిలో చలనమున్నట్టు కన్పించటంలేదు. పగలయితే, యే కారుకిందో పడిపోయేవాడు. ఇప్పుడు ముఖాన స్థిరత్వం కన్పిస్తూవుంది. బాగా కాలు సాగించిపోతున్నాడు. మళ్ళీ పరుగుతీస్తున్నాడు బలం కొద్దీ. పగటిపూట అయితే ఎంతమందిని ఆతృతలో పడగొట్టేవాడో. అసలు ఎవడో పిచ్చివాడు అనుకుని పోలీసుపట్టుకోకుండా వుండేవారా? ఒంటిగంట కావస్తూంది. రోడ్లమీద జనసంచారం లేదు. ప్రకృతి నిస్తబ్ధంగా వుంది. ప్రకృతి పగలంతా అలసిపోయి యిప్పుడు విశ్రాంతి తీసుకుంటున్నట్టుగా వుంది.

రాముడు వొకేమయిన పరుగెత్తుతున్నాడు. దారిలో అడపాదడపా ఇళ్లు కన్పిస్తున్నవి. పెద్ద దుకాణాలు దాటి చౌకికి వచ్చాడు. చౌకులో వొకటీ ఆరా బళ్లు వస్తూపోతూన్నవి. వాటి గరగరధ్వనికి వాతావరణం ప్రతిధ్వనిస్తూవుంది. వాడు ఎటూ చూడకుండా ఫుట్‌పాత్ మీద పరుగెత్తుతున్నాడు.

రాముడికి వొంట్లో యీ జవసత్వాలు యెక్కడినించి వచ్చినవో కాని వున్నకొద్దీ యింకా వేగంగా పరుగెత్తుతున్నాడు. వాడు యెన్నడూ యిలా పరుగెత్తి యెరగడు! రన్నింగురేసులకని పెడితే, పెద్ద పెద్ద మొనగాళ్లనికూడా చిత్తు చేయవచ్చు; రికార్డు బ్రేకుకూడా చేస్తాడేమో యెలా చెప్పగలం? కాని యిది మాటుమణిగిన అర్ధరాత్రి అయిపోయింది!

వాడు వసక పడింది; స్టాండీరోడ్డు కన్పిస్తూవుంది. వేగం తగ్గింపుచేశాడు. చెమటలు దిగకారుతున్నవి; గుడ్డలు ముద్ద అయిపోయినవి; నోటివెంట నురుగుజొబ్బట్లు పడుతున్నవి. కాని వాడికి యిదేమీ పట్టలేదు. ఇప్పుడు చెదిరిపోయిన శక్తులని కూడదీసుకుని, ప్రాణాలు వొడ్డి అయినా సరే, యీ భీషణ సంగ్రామంలో విజయం పొందాలి! 'నువ్వు యింటిమనిషివి, వాళ్లు పరాయివాళ్లు' యీమాట మాటిమాటికీ తలపుకు వస్తూవుంది. తనమీద యెంత బర్వాసా! దీన్ని ప్రాణాలు అర్పించి అయినా కాపాడుకోవాలి!

స్టాండీరోడ్డులో చాలా యిళ్లు దాటిపోయాడు. కాళ్లు తేలిపోతున్నవి. అవయవాలు యెదురు తిరుగుతున్నట్టుంది. ప్రాణాలు నిలిచేటట్టు లేవు. కాని ఆగకూడదు. ఆగితే బుద్ధి తిరిగిపోతుందేమో! తను 'యింటిమనిషి' నమ్మకం నిలబెట్టుకోవాలి!

పరుగులో వెనకటి తీవ్రత లేదు. వాడి పరిస్థితిని నోటివెంటపడే నురుగే చెప్పక చెపుతూంది. కాని క్షణకాలం ఆగకూడదు! బాబుగారి బంగళా దగ్గరైనా ఆగాలి లేక ప్రాణాలు వదిలిఅయినా ఆగాలి. యీ బుద్ధిని నమ్మేది యెలా? బాబుగారి బర్వాసాకి అవమానం యేపరిస్థితుల్లోనూ జరగకూడదు!

అదిగో బాబుగారి బంగళా! రాముడి ముఖాన తీవ్రమయిన జ్యోతి మెరిసింది. 'హే భగవాన్! నన్ను విశ్వాసఘాతకుణ్ణి చేయవద్దు. యీ జీవితానికి నా పెన్నిధి యిది!'

## 6

రాముడు నాలుగింటికి పోయాడు యింత వరకు పత్తాలేడు. బాబు రిజర్వుబ్యాంకుకి ఫోను చేస్తే, అతని గాబరా యింకా యినుమడించింది. రాముడు యేమయినట్టు? ఏ కారు కిందయినా పడ్డాడేమో! లేక యెవరైనా దారిలో ఆ డబ్బు దోచుకున్నారా? రకరకాల చింతలతో అతని మనసు, చాలా వుద్విగ్నమవుతూవుంది.

"మీరు వాడంటే యెక్కడలేని బర్వాసా! నేను యెన్నిసార్లు మొత్తుకున్నాను వాణ్ణి అంతగా నమ్మవద్దని. కాని మీరు నామాట చెవినిపెట్టారా? ఇప్పుడు తెచ్చికట్టండి లక్షరూపాయలు!" అని భార్య యింట్లో దెప్పుతూవుంది.

ఆ బాబుకి భార్యమాటలు కటువుగా తోచి, కోపంగా ఆమెవంక చూశాడు. రాముడు విశ్వాసఘాతం చేస్తాడా! అసంభవం.

భార్య మళ్లీ మొదలుపెట్టింది—"నేను మొదటినించే, ఆ దొంగచూపు చూసే ప్రమాదకరమయిన మనిషి అనుకున్నాను. మీ తెలివితేటలకి నాకు జాలికలుగుతూవుంది. అందర్నీ మీమాదిరే అనుకుంటారు."

బాబు అప్పటికీ యేమీ మాట్లాడలేదు.

అవతలనించి జవాబు లేకపోయేటప్పటికి భార్యకూడా కొంచెం మెత్తపడింది. "ఇంకా వ్యవధి వుంది. పోలీసులకి ఎందుకు రిపోర్టుచేయరు."

బాబు యీసారి నోరు విప్పాడు—"లేదు అలా జరగటానికి వీల్లేదు. డబ్బుకోసం రాముణ్ణి అరెస్టు చేయించను" బాబుగారి కళ్లనిండా కన్నీరుకమ్మి, రుద్ధకంఠంతో—"అతను క్షేమంగా వున్నట్టు తెలిస్తే నాకదే పదివేలు." అన్నాడు మళ్లీ.

రాత్రి బాబుకి పక్క కుదరలేదు. అటూ యిటూ వొత్తిగిలుతున్నాడు. 'నిజంగా రాముడు, మోసగించాడా? దొంగగా మారాడా? అతనిమీద నాకు యెంత నమ్మకం యేర్పడింది! అతని హృదయాన్ని అర్థంచేసుకుంటే?...వువ్వు యిలా చేయటం న్యాయమేనా? రేపు ప్రపంచానికి నేను యెలా ముఖం చూపించను?' బాబు నేత్రాలనించి కన్నీరు ధారగా ప్రవహిస్తూవుంది.

బాబుహృదయంలో రాముడిమీద క్రమంగా అపనమ్మకం మొలకలెత్తుతూ వుంది. మనస్సుకు నచ్చచెప్పుదామని యెంత ప్రయత్నించినా, యేదో వొక పారనించి 'రాముడు మోసం చేశా'డనిపిస్తూవుంది.

అర్ధరాత్రి దాటింది. ఒంటిగంటఅయింది. కంటిమీద కునుకులేదు. రకరకాల ఆలోచ

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీ-చికిత్స, కొల్తలాగు ఉచితం
టి. వి. రెడ్డి అండ్ కో., "వాసన్న-తాశ్రమము".
గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా.

# క్యూ

(14-వ పేజీ తరువాయి)

కందకు పైగా జనంగల "క్యూ"ని చూడడంతోనే, నాకు గుండెలు జారిపోయినాయి.

ఆఫీసుకు "నడిచా" వెళ్ళలేను - "క్యూ" లో గంటల తరబడి "నిలబడనూ" లేను — Hamlet పడ్డ అవస్థలో పడ్డాను-"క్యూలో నిలబడడమా? లేక నడిచివెళ్ళడమా?" అని- నడిచి ఎల్లాగూ వెళ్ళలేను కనుక, చివరకి "క్యూ"లో నిలబడడానికే నిశ్చయించాను.

మా ఊళ్ళో మాకు మల్లేనే మాబస్సులది కూడా చాలా విచిత్రమైన "నడవడి" - వస్తే ఒకేమాటు, ఒకటి తరువాత ఇంకొకటి చొప్పున, రాజకీవిగా, వరసగా పది బస్సులు వస్తాయి. రాకపోతే గంటలతరబడి అసలే రావు. ఇది ప్రజాస్వామిక యుగం కనుక మాకుమల్లే వాటికి కూడా రాకపోకలవిషయంలో సంపూర్ణస్వేచ్ఛ ఉంది. రాకపోతే సమయానికి ఎందుకు రాలేదని వాటిని అడిగేనాథుడు ఎవ్వడూ ఉండడు. నాథుడంటూ ఒకడున్నా అతని మాట అవి లక్ష్యపెట్టవు. వస్తే Stand కి పందగజాలముందో, లేక పందగజాలవెనకాలో నిలుస్తాయి. ప్రయాణీకులను దింపి, చోటు ఉన్నా ఇతర ప్రయాణీకులను తీసుకోకుండానే వెళ్ళిపోతాయి. బస్సు చప్పుడు వినపడ్డంతోనే, "క్యూ"లో ఒక గొప్ప సంచలనం బయల్దేరుతుంది. మొదట సుషుప్తిలోవున్న శ్రేణి, అంటే "క్యూ", Bus దర్శనభాగ్యం కలగడంతోనే జాగ్రదవస్థలోకి వస్తుంది. ఉద్వేగాన్నీ, ఉక్రోషాన్నీ కక్కుతుంది. ఆగ్రహావేశాల్ని కనపరుస్తుంది. దుమ్ములో, పొగలలో యావత్శ్రేణీ బస్సుపై విరుచుకుపడుతుంది. జనసమూహం కోతుల దామెరగా మారుతుంది. పక్కలనించి ఎక్కేవాళ్లు కొందరు - వెనకాముందులనించి ఎక్కేవాళ్లు మరికొందరు - తోసుకొని వెళ్ళడంలో జాతి మత లింగ విభేదాలు ఉండవు - ప్రజాస్వామికాదర్శాలు, నగ్నంగా కట్టెదుట కనబడుతాయి. "క్యూ" చివరవున్న మనిషి, బస్సులో మొదటి "సీటు"లో ఉంటాడు. "క్యూ" మొదటవున్న మనిషి, బస్సుకి పందగజాల ఎడం అవుతాడు. ఇంతలోకే బస్సు వెళ్ళిపోతుంది. రెడ్డివచ్చె మొదలాడన్నట్లు, మళ్లీ కొత్తగా "క్యూ" ఏర్పడుతుంది. అప్పుడు ఏవ్యక్తికూడా "క్యూ"కి అతీతంకావడానికి వీలు లేదు. అతీతం అవుతే, వున్న కాస్త అవకాశం చేతులారా జారవిడుచుకోవాల్సివస్తుంది.

అప్పట్లో నాలుగు బస్సులు వచ్చాయి - నాలుగూ వెళ్ళిపోయినాయి. నాలుగుసార్లు క్యూలు ఏర్పడినాయి. కాని చివరవరకూ నేను "క్యూ"ని వదిలి ఉండలేక పోయినాను - దయ్యాలు లేవని ఇతరులకి నమ్మకంగా చెప్పి, మనంమాత్రం భయపడకుండా ఉండలేనట్లు - దేవుడులేడని నమ్మిన నాస్తికుడు, ఎందుకైనా మంచిదని దేవాలయం కనపడడంతోనే, "మెకానికల్"గా దండం పెట్టినట్లు - ఆరోజు Necessary Evil గా "క్యూ" నా వెంట బడింది. అయిదోసారి సాధించి ఏదోవిధంగా బస్సు ఎక్కాను- జుట్టూ, కనుబొమలూ దుమ్ముతో నిండిపోయినాయి. టోపి క్రిందపడిపోయింది. పోటీలో ఉత్సాహం, త్యాగం ఎందుకు ఉంటాయో తెలియదు - ఆఫీసులో మాటకి ముందు ఆఫీసర్ నన్ను పిలవడం కద్దు. నాలో ఏదో విశిష్టత ఉండికాదు- అతని అధికార గర్వాన్ని నాపై ప్రయోగించి నా దాస్యవృత్తిని నాకు కళ్ళకి కట్టినట్లు చూపడానికి. టోపీలేకుండా అతని ముందుకు వెళ్లడం బాగుండదని తోచి సెలవు చీటీ వ్రాసి హెడ్ గుమాస్తాకి యిచ్చాను. నా అవతారం చూచి "ఏమిటిదని?" అతను అడిగాడు. "మరేమీ లేదు - ఒంటి నిండా దుమ్ము అయింది - ఇది "క్యూ" ప్రభావమని చెప్పాను- అతను ఒకవింత మృగాన్ని చూచినట్లు నావేపు చూచాడు - అతని టేబుల్ పైన నాకు Seniority list కనపడింది. దానిలో ఒక ఉద్యోగి పేరు తరువాత, ఇంకొక ఉద్యోగి పేరు వ్రాసి వుంది. అక్కడకూడా ఒక "క్యూ" ప్రత్యక్షమైనందుకు విచారంతో గుండె బరువెక్కింది. ఇక ఈ "క్యూ" నించి మానవమాత్రుడికి విముక్తి ఉండదనితోచింది. జీవితావసరాల వలె, ఈ "క్యూ" పద్ధతి, ఒక అవసరంగా మారింది.

"క్యూ" కి దడిసి కాలినడకనే, ఆఫీసు నించి యింటికి తిరిగి వచ్చాను.

* * * *

మధ్యాహ్నం ఒక కునుకుతీసి లేచేసరికి, శరీరం తేలికగా కనపడింది. ఉత్సాహం వెల్లివిరిసింది. తీసుకోక, తీసుకోక ఆనాడు సెలవు తీసుకున్నాను. మళ్లీ మళ్లీ సెలవు అడిగితే దొరకదు. జన్మకు ఒక శివరాత్రి వలె సెలవు లభించింది. కనక ఆరోజు హాయిగా గడపాలనుకున్నాను. "హాయిగా గడపడమంటే, ఏమిటని" ఆలోచించాను. మూడవతరగతి గుమాస్తాకు, సినిమాకి వెళ్లడం తప్ప, హాయిగా గడపడానికి, యితరవ్యాసంగమేమీ ఉండజాలదని తోచింది. పత్రిక తిరగవేస్తే, Royal లో "The best years of our lives" నడుస్తున్నదని తెలిసింది. "మనదీ ఒక బ్రతుకేనా? ఇవేనా మన మంచిరోజులని?" నిస్పృహకలిగింది. ఇది చాలా గడ్డు సమస్య - దీనినిగూర్చి ఆలోచించి లాభం లేదని తోచి, కాలినడకని Royal కి వెళ్ళాను. Royal లో ప్రతి కిటికీ దగ్గర నాకు ఒక పెద్ద "క్యూ" కనపడింది. ఏడు అణాల కిటికీదగ్గర, పన్నెండణాలకి కిటికీ దగ్గరికంటె రెండింతలు జనం కనపడింది. రూపాయి రెండణాల కిటికీ దగ్గర జనం కొంచం తక్కువగా ఉంది. పైగా ఆ "క్యూ"లో యిద్దరు ముగ్గురు స్త్రీలుకూడా ఉన్నారు. క్యూని ఎంత అసహ్యించుకున్నా, భౌతికాకర్షణలకి దాసుడినై, చివరికి అదే క్యూలో వెళ్ళినిలబడినాను.

మా"క్యూ"లో ఒక యువకుడి పక్కన ఒక అందమైన అమ్మాయి నిలబడిఉంది. యువకుడు సూటిగా ఆ అమ్మాయి కళ్లల్లోకి చూస్తున్నాడు. యువతి Receptive గా, అతని చూపులకి తన చూపులతో మారు పలుకుతున్నది. కొంతకాలం చూపులతో

(31-వ పేజీ చూడండి)

---

నలు అతని మనస్సుని చీకాకు పరుస్తున్నవి. అరాత్తుగా వున్మత్తునిమాదిరి లేచి కూచుని వుద్రేకంగా— "నిన్ను అరెస్టు చేయిస్తాను. జైల్లో పెట్టిస్తాను. నువ్వు ఎక్కడున్నా వదలను! బద్మాష్ జాగ్రత్త! నా కంట పడ్డావంటే షూట్ చేస్తాను." అంటూ పక్కమీదనించి తుపాకి తీసుకురావటానికి దూకాడు. ఇంతలో యేదో తలుపుకు కొట్టుకున్న ధ్వని అయింది

అంతా వొక్కసారిగా మేల్కొన్నారు. స్విచ్ నొక్కారు. లైట్లన్నీ వెలిగినై. వచ్చిచూస్తే రాముడు బోర్లపడివున్నాడు. రాముడి నోటినించి రక్తం కారుతూవుంది. సీలువేసిన మనీబాగ్ చెక్కుచెదరకుండా రాముడి నారలేని చేతుల్లోవుంది! "అరే! రాముడు!"అని, బాబు పెద్దగా కేకవేశాడు.

బాబు వాణ్ణి లేవదీయబోయి, కెవ్వుమన్నాడు. పాపం బాబు తలపట్టుకుని, అక్కడే చతికిలపడ్డాడు. డబ్బు దక్కింది కాని రాముడు దక్కలేదు! వాడి హృదయవేదనకూడా బాబుకి అజ్ఞాతంగానే వుండిపోయింది!

---